# చక్రాలు

సి.డబ్ల్యు. లెడ్బీటర్ గారి 'చక్రాస్' పుస్తకము నుంచి సంగ్రహించబడినది.

ఇందులోని ప్రతి విషయం భవిష్యత్తు గురించి తెలుసుకొనే శక్తిని పొందిన వ్యక్తిచే రచించబడినది.

ఒక వ్యక్తి ఎప్పుడైతే తన జ్ఞానేంద్రియాలను అభివృద్ధి చేసుకుంటాడో ఆ వ్యక్తి ఖచ్ఛితంగా ఇతరులకంటే బాగుగా ప్రపంచాన్ని చూసి ఆస్వాదించగలుగుతాడు. ఈ క్రమంలో మొదటిగా ఆకర్షింపచేసేవి మనలోని చక్రాలు. ఎప్పుడైతే ఈ చక్రాలను క్రొత్త దిశగా మళ్ళిస్తామో ఆ నాటినుండి పూర్వము ఎప్పుడులేని శక్తిని, పొందలేనివి, చూడలేనివి మనము పొందగలుగుతాము.

చక్రాల యొక్క భావాలు, వాటి ఎదుగుదల, స్థితి వ్యక్తి కళ్ళ ముందు ఖచ్ఛితంగా రంగులతో కనిపిస్తాయి. ప్రకాశవంతమైన వాటి కాంతి, ఎప్పటికి ఆపలేని కదలిక వ్యక్తి యొక్క ఆధీనంలోనికి వస్తాయి. అప్పటినుండి సదరు వ్యక్తి చక్రాల గురించి ఎంతో తెలుసుకుంటాడు.

ప్రతి వ్యక్తి తన భౌతిక కదలికలను అదుపుచేస్తాడు, కాని ఎవరైతే ఈ చక్రాలను అదుపుచేయగులుగుతారో వారే సమర్ధవంతులు.

మనము చక్రం అనే పదాన్ని ఎన్నో విధాలుగ వింటూ ఉంటాం. ఉదా॥ బండి చక్రం, విధి చక్రం, బుద్ధుడు చెప్పిన జననము మరియు మరణ చక్రం, ధర్మ చక్రం. మనం భౌతికంగా జీవించాలంటే ప్రధానంగా కావలసినవి మూడు. అవి ఆహారం, గాలి, గ్రహించే శక్తి. ఈ శక్తి అన్ని తలములయందు ఉంటుంది, కాని మన కర్తవ్యం ప్రస్తుతానికి దానిని గ్రహించడమే.

ఈ భౌతిక ప్రపంచంలో దీనిని గ్రహించాలంటే మొదట దాని ప్రణాళికను మరియు నిర్మాణాన్ని తెలుసుకోవాలి. అసలు చక్రాలు అంటే ఏమిటి, మన శరీరంలో ఎన్ని చక్రాలు ఉన్నాయనే వాటి కదలికలు ఏమిటో తెలుసుకుందాం.

ఒక వ్యక్తి యందు ఏ కేంద్రం నుండి అయితే శక్తి మరియొక దానికి ప్రవహించునో ఆ కేంద్రాన్నే చక్రం అంటారు. ఏ వ్యక్తి భవిష్యత్తుని గ్రహించే శక్తి కలడో అతడు వీటిని చూడగలడు. ఇవి టీ-సాసర్ రూపంలో, గౌరీ మనోహర పూల వలె ఉంటాయి.

ఈ చక్రాలు అభివృద్ధి చెందినవి కాకపోతే, చిన్న వృత్తాకారంలో, 2 ఇంచుల వెడల్పులో కనిపిస్తాయి. సాధారణమైన వ్యక్తిలో పాలిపోయిన రంగులో కనిపిస్తాయి. అదేవిధంగా ఎప్పుడైతే అభివృద్ధి చెందుతాయొ అప్పుడు ఆకర్షణీయంగా మరియు పరిమాణంలో పెద్దవిగా కనిపిస్తాయి. ఈ చక్రాలు మన భౌతిక శరీరంలో ఎన్నో అవయవములతో సంబంధం కలిగి ఉంటాయి. దానిని మనం ఈ క్రింది బొమ్మ ద్వారా చూడవచ్చు.



మానవునిలోని చక్రాలు మరియు వాటి సంబంధము

మన శరీరంలో ఈ 7 చక్రాలు వివిధ ప్రదేశాలలో ఉంటాయి. వీటి పేర్లు, అవి ఉండే ప్రదేశాన్ని మనము ఈ క్రింది పట్టిక ద్వారా తెలుసుకుందాము.

| చక్రం పేరు | ప్రదేశం |
|---|---|
| మూలాధార చక్ర | వెన్నెముక చివర |
| స్వాధిష్టాన చక్ర | ప్లీహం పైన |
| మణిపూరక చక్ర | నాభి |
| అనాహత చక్ర | హృదయం పైన |
| విశుద్ధి చక్ర | గొంతు |
| ఆజ్ఞా చక్ర | కనుబొమ్మల మధ్యలో |
| సహస్రార చక్ర | తల పై భాగంలో |

ఈ చక్రాలు ఎప్పుడు తిరుగుతూనే ఉంటాయి. వీటి నుండి ప్రధానమైన శక్తి ప్రవహిస్తుంటుంది. ఈ శక్తి లేనిచో మన భౌతిక శరీరం లేనట్లే. అందువలన ప్రతి వ్యక్తిలో ఈ చక్రాల కదలిక ఉంటుంది. కేవలం వాటి హెచ్చు తగ్గులో మాత్రమే తేడా ఉంటుంది. ఏ విధంగా అంటే బాగా అభివృద్ధి చెందిన వ్యక్తిలో ప్రకాశవంతంగా ఉంటాయి, దాని ద్వారా ఎంతో శక్తి విడుదల అవుతుంది. అదే సాధారణ వ్యక్తిలో పాలిపోయినవిగ, నెమ్మది కదలికతో ఉంటాయి.



దేహం లోని చక్రాలు మరియు వాటి ప్రదేశం

ఈ చక్రాలకి సైకిల్ చక్రం వలె స్పోక్స్ ఉంటాయి, కాని ఈ స్పోక్స్ యొక్క సంఖ్య వివిధ చక్రాలలో రకరకాలుగ ఉంటుంది. చక్రాలలోని శక్తి అలలుగా ప్రవహిస్తుంది. ఈ అలలు యొక్క సంఖ్య, చక్రాలలోని స్పోక్స్ సంఖ్య మీద ఆధారపడి ఉంటుంది. ఈ 7 చక్రాలు వివిధ రంగులు కలిగి ఎంతో ప్రకాశవంతంగా ఉంటాయి.

R. Haarika, B.Tech, selected for Andhra Bank, Khammam